మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక
పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 30 ఆదివారం 29 - 06 - 2025 పేజీలు: 8 వెల: 4

## నగరూరు రాఘవేంద్ర ఇంటి వేడుకకు ప్రముఖులు హాజరు



4లో..


### గ్యాంగ్ రేప్ ఘటనపై వైద్య నివేదికలో

# షాకింగ్ నిజాలు!

- బాధితురాలి శరీరంపై తీవ్ర గాయాలు ఉన్నట్టు వైద్య నివేదిక
- సెక్యూరిటీ గార్డుతో మొత్తం నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు



మన గళం డెస్క్ : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో న్యాయ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించిందనే కక్ష తోనే ప్రధాన నిందితుడు, అధికార టీఎంసీ విద్యార్థి విభాగం నేత ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. బాధిత విద్యార్థినికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఒళ్లు గగుర్పొడిచే వాస్తవాలు వెలుగుచూశాయి. ఆమెపై సామూహిక అత్యాచారం జరిగినట్లు వైద్యులు ధ్రువీకరించారు. 2 లో..



### ప్రధాని మోదీకి ధర్మ చక్రవర్తి

# బిరుదు ప్రదానం

మన గళం, న్యూఢిల్లీ : జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద జీ మహారాజ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి "ధర్మ చక్రవర్తి" బిరుదు ప్రదానం చేశారు. ఈ గౌరవాన్ని ప్రధానమంత్రి మోదీ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నేను దీనికి తగినవాడిని కాదని 2లో..



# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

- ఘటనలో 16 మంది పాక్ సైనికులు దుర్మరణం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరోసారి నెత్తురు చిందింది. ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో సైనిక కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థానీ తాలిబన్లు జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌరులతో సహా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన ఈ 2 లో..

## మహిళల రక్షణకు

# పెద్దపీట

- హోం మంత్రి వంగలపూడి అనిత

- స్మార్ట్ పోలీసింగ్‌తో నేరాలకు అడ్డుకట్ట
- శక్తి యాప్ ద్వారా మహిళలకు భద్రత
- అసాంఘిక శక్తుల అడ్డాలను గుర్తించి చర్యలు తీసుకుంటాం
- ఏపీలో ఇటీవల ఆన్‌లైన్ మోసాలు కూడా బాగా పెరిగాయి
- ప్రజలు అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దు



మన గళం, విజయవాడ: మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. నేడు శక్తి యాప్ ద్వారా మహిళలకు భద్రత, భరోసా ఇస్తున్నామని ఉద్ఘాటించారు. మొబైల్ మన చేతిలో ఉంటే.. ప్రపంచం మొత్తం మన చేతిలోనే ఉంటుందని సీఎం చంద్రబాబు చెబుతారని గుర్తుచేశారు. అదే మొబైల్‌ను మనకు రక్షణగా, అస్త్రంగా వినియోగించుకోవాలని సూచించారు. శనివారం విజయవాడ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సురక్ష 360 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్న వారు వాట్సాప్ నెంబర్‌కు ఒక్క మెసేజ్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తం అవుతారని హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు. సీసీ కెమెరాల ద్వారా ఏపీలో నేరాల సంఖ్య తగ్గిందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ టెక్నాలజీ వినియోగంలో ముందంజలో ఉందని ప్రశంసించారు. ఎక్కడ నేరం జరిగినా, ట్రాఫిక్ స్తంభించినా.. అసాంఘిక శక్తుల అడ్డాలను టెక్నాలజీ ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అస్త్రం యాప్ ద్వారా ఎప్పటిక ప్పుడు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. నేడు పోలీసింగ్ అనేది ప్రజలకు చాలా చేరువ అవుతుందని తెలిపారు హోంమంత్రి అనిత. మోడల్ పోలీస్ స్టేషన్‌ను ఎన్టీఆర్ జిల్లా మొత్తం విస్తరించాలని హోంమంత్రి



### ఎన్ని దాడులు చేసినా పాకిస్థాన్

# బుద్ధి మారదు

- మళ్లీ టెర్రరిస్ట్‌ల లాంఛ్ ప్యాడ్స్‌ను నిర్మిస్తున్న దాయాది దేశం

మన గళం, న్యూఢిల్లీ : ఎన్ని దాడులు చేసినా, ఎంత నష్టం వాటిల్లినా పాకిస్థాన్ తన బుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. భారత్‌పై విషం కక్కడాన్ని మానుకోదు. ఉగ్రవాదం విషయంలో భారత్ చేతిలో చావుదెబ్బ తిన్నప్పటికీ పాక్ తన తీరును మార్చుకోవడం లేదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో వెనకడుగు వేయడం లేదు. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్‌ను పాకిస్థాన్ మళ్లీ 2లో..

# జగన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వ నాశనం చేశారు




మన గళం, కోనసీమ : రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం నిర్వహించడం అత్యంత హాస్యాస్పదమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో హామీలు 2 లో..

# మహా న్యూస్ కార్యాలయంపై దాడి

- ఘటనను తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్
- ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణన
- దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



2లో..



మన గళం, అమరావతి : హైదరాబాద్‌లోని ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ 'మహా న్యూస్' ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి తమ మద్దతు ప్రకటించారు.



# ఒక్క క్లిక్‌తో హెల్త్ హిస్టరీ

- త్వరలో రోగుల వివరాలు డిజిటలైజ్
- ఆరోగ్య సమస్య, చికిత్స చేసిన వైద్యుడి పేరు, వాడిన, వాడుతున్న వివరాలన్నీ డిజిటలైజ్
- ఆరోగ్య ఆంధ్రకు కుప్పం నుంచే తొలి అడుగు

మన గళం, అమరావతి : ఆరోగ్య ఆంధ్ర కల సాకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుంచే తొలి అడుగు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ కేంద్రాన్ని కుప్పం ప్రాంతీయ ఆసుపత్రిలో నెలకొల్పారు. దీనికి నియోజకవర్గంలోని 11 పీహెచ్‌సీలు, 2 యూపీహెచ్‌సీలను అనుసంధానించి, ప్రయోగాత్మకంగా సేవలు ప్రారంభించారు. సీఎం చంద్రబాబు ఈ సేవలకు వచ్చే 2 లో..

### వల్లభనేని వంశీ బెయిల్‌పై

# ప్రభుత్వం కీలక నిర్ణయం



మన గళం, అమరావతి : గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీకి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఇచ్చిన బెయిల్‌పై సుప్రీంకోర్ట్‌కు వెళ్లాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్ట్‌లో ఉన్న అడ్వకేట్ ఆన్ రికార్డ్స్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2019 నుంచి 2024 వరకు గన్నవరం నియోజకవర్గంలో జరిగిన మట్టి అక్రమ తవ్వకాలపై విజిలెన్స్ నివేదిక మేరకు ఏపీ పోలీసులు కేసు నమోదు చేసిన 2లో..

# గ్యాంగ్ రేప్ ఘటనపై వైద్య నివేదికలో షాకింగ్ నిజాలు!

నిందితులు అత్యంత పాశవికంగా ప్రవర్తించినట్లు రిపోర్టులో తేలింది. "బాధితురాలి మెడ, ఛాతీ భాగాలపై పదునైన పంటి గాట్లు ఉన్నాయి. గోళ్లతో రక్కిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆమె వ్యక్తిగత అవయవాలను కూడా తీవ్రంగా గాయపరిచారు" అని ఓ సీనియర్ పోలీసు అధికారి మీడియాకు వివరించారు. ఈ నెల 25న కస్బా ప్రాంతంలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.

– సెక్యూరిటీ గదిలో బంధించి

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న బాధితురాలిని నిందితులు సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి లాక్కెళ్లి బంధించారు. అనంతరం ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వారి బారి నుంచి తప్పించుకోవడానికి బాధితురాలు ప్రయత్నించగా, హాకీ స్టిక్‌తో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దారుణాన్ని బయటకు చెబితే, ఆమె తల్లిదండ్రులపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతామని ప్రధాన నిందితుడు బెదిరించినట్లు బాధితురాలు తన వాంగ్మూలంలో పేర్కొంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా (31) అదే కళాశాల పూర్వ విద్యార్థి. ప్రస్తుతం న్యాయవాదిగా పనిచేస్తూ, అదే కాలేజీలో ఒప్పంద అధ్యాపకుడిగా కూడా కొనసాగుతున్నాడు. అతనికి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. టీఎంసీ విద్యార్థి విభాగానికి దక్షిణ కోల్‌కతా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. దీంతో ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసులో మిశ్రాతో పాటు ఇద్దరు సీనియర్ విద్యార్థులను, వారికి సహకరించిన కాలేజీ సెక్యూరిటీ గార్డును కూడా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.

# ప్రధాని మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం

నేను భావిస్తున్నాను. కానీ సాధువుల నుండి మనం ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరిస్తాం అనేది మన సంస్కృతి. కాబట్టి, నేను ఈ ప్రసాదాన్ని వినయంగా స్వీకరించి మా భారతికి అంకితం చేస్తున్నాను." అని అన్నారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి ఈ శతాబ్ది ఉత్సవాలు నాంది పలుకుతాయి. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు గౌరవనీయ జైన నాయకుడి ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆచార్య విద్యానంద్ జీ జూన్ 28, 1987న 'ఆచార్య' బిరుదును పొందారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. "ఇది కేవలం గౌరవం కాదు, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార" అని మోదీ అన్నారు. ఈ వేడుకలను క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలుగా అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి ఆచార్యకు తన నివాళులర్పించారు. శత జయంతి నివాళిలో భాగంగా ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ గౌరవార్థం స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అంతకుముందు రోజు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి షెకావత్ "ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ జీవితం, వారసత్వం" అనే ప్రదర్శనను సందర్శించారు.

# పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి

మొదటి పేజీ తరువాయి

సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. పేలుడు తీవ్రతకు సమీపంలోని రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోయాయని, ఫలితంగా ఆరుగురు చిన్నారులు గాయపడ్డారని జిల్లాలోని ఒక పోలీస్ అధికారి వెల్లడించారు. మొదట మృతుల సంఖ్య 13గా ఉన్నప్పటికీ, ఆ తర్వాత 16కి పెరిగినట్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ ఆత్మాహుతి దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్టు పాకిస్థానీ తాలిబన్‌కు చెందిన హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ప్రకటించుకుంది. ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారం చేపట్టినప్పటి నుంచి పాక్ సరిహద్దు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగాయి. తమ భూభాగం నుంచి ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని పాకిస్థాన్ పదేపదే ఆఫ్ఘనిస్థాన్‌పై ఆరోపణలు చేస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తూ వస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ గ్రూపులు జరిపిన దాడుల్లో సుమారు 290 మంది మరణించారని, వీరిలో అత్యధికులు భద్రతా సిబ్బందేనని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ గణాంకాలు చెబుతున్నాయి.

# పాకిస్థాన్ బుద్ధి మారదు

తిరిగి నిర్మిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ ప్రతికారం తీర్చుకుంది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలు, ట్రైనింగ్ క్యాంపులను బాంబులు, మిస్సైళ్లతో నాశనం చేసింది. భారత్ దాడి వల్ల పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలు, టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్ దారుణంగా దెబ్బతిన్నాయి. దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి. ఇంత జరిగినా పాక్ బుద్ధి తెచ్చుకోలేదు. భారత్ దాడిలో దెబ్బతిన్న ఉగ్రస్థావరాలను పాక్ తిరిగి నిర్మిస్తోందని భారత్ నిఘా వర్గాలకు సమాచారం అందినట్టు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ దాడుల సమయంలో ధ్వంసమైన టెర్రరిస్ట్ లాంఛ్‌ప్యాడ్స్, శిక్షణా శిబిరాలను పాక్ పునర్నిర్మిస్తున్నట్టు కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. పాకిస్థాన్ సైన్యం, ఆ దేశ గూఢచార సంస్థ ఐఎస్ఐ కలిసి ఉగ్రవాద ట్రైనింగ్ క్యాంపులను, పీఓకేలో ఉగ్రవాదుల కోసం మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నట్టు సమాచారం.

# జగన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వ నాశనం చేశారు

మొదటి పేజీ తరువాయి

అమలు చేయలేదని విమర్శించారు. సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, వికలాంగుల పింఛన్ల పెంపు, ప్రత్యేక హోదా, 30 లక్షల ఇళ్ళ నిర్మాణం వంటి హామీలు అమలు చేయలేదన్నారు. జగన్ ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. కమీషన్ల కోసం అమర్‌రాజా, కియా వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని లేని రాష్ట్రం చేశారన్నారు. నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీలు అంటూ వారికి ఒక రుణం కూడా మంజూరు చేయలేదని విమర్శలు గుప్పించారు. ఎస్సీలకు సంబంధించి 26 పథకాలను రద్దు చేసింది జగన్ ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు గానీ ఒక్క పైసా కూడా కార్పొరేషన్‌లకు వేయలేదన్నారు. ప్రజలు జగన్‌ను విశ్వసించలేదని.. అందుకే 11 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను అంత దారుణంగా చీదరించుకున్నా బుద్ధిలేకుండా రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం చేపట్టడం దారుణమంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ వాళ్ళ పరిస్థితి నూతిలో కప్పల మాదిరిగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు చేశారు. జగన్ 175 నియోజకవర్గాల ఇంఛార్జ్‌ల సమావేశంలో అన్నీ అవాస్తవాలే అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. వైసీపీ రీకాల్ బాబు అనే కార్యక్రమానికి తెరలేపారని.. జగన్ రీకాల్ బాబు అంటే ప్రజలు నవ్వుతున్నారంటూ ఎద్దేవా చేశారు. క్విట్ పాలిటిక్స్ జగన్... అనే నినాదాన్ని తాము ఇస్తున్నామన్నారు. అన్యాయానికి, అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అంటూ దుయ్యబట్టారు. జగన్ రాజకీయాలలో ఉండటానికి అనర్హుడన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలలో 80 శాతం అమలు చేశారని తెలిపారు. జగన్‌కు, వైసీపీ నాయకులకు దమ్ముంటే కూటమి హామీల అమలు , గతంలో వైసీపీ ఇచ్చిన హామీల అమలుపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మహా న్యూస్ కార్యాలయంపై దాడి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంలోకి దుండగులు ప్రవేశించి విధ్వంసం సృష్టించడం అత్యంత దారుణమైన చర్య అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి హింసాత్మక ఘటనలకు ఏమాత్రం ఆస్కారం లేదని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, దాడుల ద్వారా మీడియా గొంతును అణచివేయాలని చూడటాన్ని సమాజం ఎప్పటికీ అంగీకరించదని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మహా న్యూస్ యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి సంఘీభావం ప్రకటిస్తున్నామని తెలిపారు. మరోవైపు, మంత్రి నారా లోకేశ్ కూడా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజల వాణిని వినిపించే మీడియా సంస్థలపై దాడులు చేయడాన్ని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పరిగణించాలని అన్నారు. ప్రసారమయ్యే కథనాల పట్ల ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేయడానికి లేదా వివరణ కోరడానికి చట్టబద్ధమైన మార్గాలున్నాయని గుర్తుచేశారు. వాటిని విడిచిపెట్టి భౌతిక దాడులకు పాల్పడటం క్షమించరాని నేరమని వ్యాఖ్యానించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన కోరారు.



# వల్లభనేని వంశీ బెయిల్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

విషయం తెలిసిందే. ఏసీబీ నమోదు చేసిన ఈ కేసులో పీటీ వారెంట్ అమలు చేస్తున్నారని హైకోర్టును వంశీ ఆశ్రయించారు. అయితే వేకేషన్ కోర్ట్‌లో వంశీకి హైకోర్ట్ బెయిల్ ఇచ్చింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. మట్టి అక్రమ తవ్వకాలతో ప్రభుత్వానికి రూ.195 కోట్లు నష్టం జరిగిందని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఇంతటి భారీ నష్టం కలిగిన కేసులో హైకోర్ట్ బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అడ్వకేట్ ఆన్ రికార్డ్స్‌కు ఆదేశాలు ఇస్తూ హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జీవో జారీ చేశారు. హైకోర్ట్ వంశీకి ఇచ్చిన బెయిల్‌ని రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్ట్‌లో సోమవారం స్పెషల్ లీవ్ పిటీషన్ వేసే అవకాశం ఉంది.

# ఒక్క క్లిక్‌తో హెల్త్ హిస్టరీ

మొదటి పేజీ తరువాయి

నెలలో లాంఛనంగా శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం చిత్తూరు జిల్లా, తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నారు. రోగుల వివరాలు డిజిటలైజ్ : ముందుగా పీహెచ్‌సీలకు వచ్చే రోగుల వివరాలన్నింటినీ డిజిటలైజ్ చేస్తారు. ఆరోగ్య సమస్య, చికిత్స చేసిన వైద్యుడి పేరు, వాడిన, వాడుతున్న ఔషధాల వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. దానికో యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ కేటాయించి రోగికి ఇస్తారు. భవిష్యత్తులో ఆ వ్యక్తి వేరే ఏదైనా ఆసుపత్రికెళ్లినా తన ఐడీ వైద్యుడికి చెబితే చాలు. వైద్యుడు ఆ వ్యక్తి 'హెల్త్ హిస్టరీ' తెలుసుకొని, మెరుగైన చికిత్స అందిస్తారు. ఒక్కసారి వివరాలు డిజిటల్ అయితే నెర్వ్ కేంద్రం ద్వారా ఎక్కడున్నా వైద్యుల సూచనలు పొందొచ్చు. గర్భిణులు, బాలింతల సేవలపై



నెర్వ్ కేంద్రం ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలను అప్రమత్తం చేస్తుంది. నెర్వ్ కేంద్రాల్లో వైద్యులు, ఏఎన్‌ఎంలు నిత్యం అందుబాటులో ఉంటారు. ఈ కేంద్రాల ద్వారా రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందుతాయని చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. వీడియోకాల్ ద్వారా వైద్య సేవలు : ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 30.90 లక్షల మంది డిజిటల్ నెర్వ్ కేంద్రం సాయం పొందారు. రోగి మారుమూల ప్రాంతంలో ఉన్నా వీడియోకాల్ ద్వారా వైద్యులతో మాట్లాడుతున్నారు. 1.17 లక్షల మంది వర్చువల్ పద్ధతిలో వైద్యుల సూచనలు, తీసుకున్నారు. నెర్వ్ కేంద్రానికి కాల్ చేసి రోగి ఐడీ చెప్పగానే వైద్యులు వివరాలు పరిశీలించి, సమస్య తెలుసుకొని సూచనలు అందజేస్తున్నారు. కర్ణాటకలోని కోలారు జిల్లా, హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పురంలతోపాటు చెన్నై, కోల్‌కతా, గువాహటిలోనూ ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. మంత్రులు లోకేశ్, సత్యకుమార్ గతేడాది కోలారు వెళ్లి డిజిటల్ నెర్వ్ కేంద్రాలను పరిశీలించారు.

# మహిళల రక్షణకు పెద్దపీట

అనిత సూచించారు. సురక్ష యాప్, సురక్ష డివైస్ వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఏపీలో ఇటీవల ఆన్‌లైన్ మోసాలు కూడా బాగా పెరిగాయని చెప్పారు. ప్రజలు కూడా అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని కోరారు. ఇలాంటి మోసాలను కూడా అరికట్టేందుకు టెక్నాలజీ ద్వారా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. ప్రజల భద్రత కోసం ఏపీ పోలీస్‌శాఖ, తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. స్మార్ట్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలకు అడ్డుకట్ట వేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వీఐపీ, వీవీఐపీలు ఎక్కువగా ఉంటే భద్రత చాలా అవసరమని తెలిపారు. డ్రోన్లు, సీసీ కెమెరాలతో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరిగిన అడ్డుకట్ట వేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# ఎఫ్‌సీఐ, సివిల్ సప్లై శాఖను మరింత పటిష్టం చేస్తాం

మన గళం, విజయవాడ: ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏపీకి సంబంధించి సివిల్ సప్లైతో 2017 నుంచి కలిసి పని చేస్తోందని తెలుగుదేశం ఎంపీ, ఎఫ్‌సీఐ ఏపీ చైర్మన్ లావు శ్రీ కృష్ణదేవరాయలు) వెల్లడించారు. శనివారం విజయవాడలో ఎఫ్‌సీఐ, సివిల్స్ సప్లై శాఖతో సంయుక్తంగా రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లావు శ్రీ కృష్ణదేవరాయలు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావు శ్రీ కృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఎక్కువభాగం ప్రొక్యూర్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ సివిల్ సప్లై శాఖ చేస్తోందని తెలిపారు లావు శ్రీ కృష్ణదేవరాయలు. అదనంగా ఉన్న కోటాను మాత్రం ఎఫ్‌సీఐ తీసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తోందని లావు శ్రీ కృష్ణదేవరాయలు పేర్కొన్నారు. నేడు ఈ సమావేశంలో జీఎం, ఇతర ఉన్నతాధికారులు వివిధ అంశాలపై చర్చించారని వెల్లడించారు. ఎఫ్‌సీఐ గోడౌన్‌కు వచ్చే బియ్యం క్వాలిటీని పెంచడంతో పాటు, స్టోరేజీ కెపాసిటీ ఇప్పుడు మరింత పెంచాలని నిర్ణయించామని తెలిపారు. ఎఫ్‌సీఐ గోడౌన్స్ ఖాళీగా ఉంటే వాటిని కూడా వినియోగించుకోవాలని చెప్పారని అన్నారు.

## శ్రీశైలం మల్లన్న హుండీల లెక్కింపు



మనగళం శ్రీశైలం : ఈ రోజు (27.06.2025)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ 4,78,54,875/- నగదు రాబడిగా లభించింది. ఇందులో ఆలయాల హుండీల ద్వారా రూ.4,70,34,342/- లు మరియు అన్నప్రసాద వితరణ హుండీలాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 31 రోజులలో (26.05.2025 నుండి 26.06.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే అన్నప్రసాద వితరణ హుండీల రాబడిని భక్తులు (17.02.2025 నుండి 26.06.2025 వరకు ) సమర్పించడం జరిగింది. అదేవిధంగా 842 యుఎస్ఏ డాలర్లు. 121 సౌదీ రియాల్స్, 218- కువైట్ దినార్స్, 145 యు.ఏ.ఈ దిర్హామ్స్, 70- మలేషియా రింగిట్స్ 8 సింగపూర్ డాలర్లు, 35 ఇంగ్లాండు పౌండ్సు, 20- ఎ.యు.ఎస్ డాలర్సు, 30 హంకాంగ్ డాలర్లు, 10- కెనడా డాలర్లు, 600 శ్రీలంక రూపీస్. 15 %-% యూరోస్, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. కాగా అప్రైజర్ రాని కారణంగా ఈ రోజు జరిగిన హుండీల లెక్కింపులో బంగారు, వెండి లెక్కించలేదు. ఈ రోజు లభించిన బంగారు, వెండిని కూడా తిరిగి హుండీలోనే సమర్పించడం జరిగింది. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్. రమణమ్మ, ఎస్. మోహన్, జిల్లా దేవదాయశాఖ అధికారి, నంద్యాల, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.





## సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా రైతులకు మేలు చేయండి.




మనగళం, నంద్యాల :సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా రైతులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకోవాలని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి కోరారు. శనివారం విజయవాడలోని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆలోచనకు అనుగుణంగా రైతులకు మేలు జరిగే విధంగా సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ నిర్ణయాలు ఉండాలని కోరారు. సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా నంద్యాలలో ఈ ప్రొక్యూర్ మెట్ చేపట్టి గోదాములు తీసుకొని రైతుల ధాన్యం నిల్వలకు సహకరించాలని, సివిల్ సప్లయ్ కి కూడా గోదాములు అద్దెకు ఇవ్వడం వల్ల మేలు జరుగుతుందని, కర్నూలులో ఉన్న డివిజనల్ సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని అనంతపురంకు తరలించ వద్దని ఆయన కోరారు.

# శ్రీశైలం డ్యాం డేంజర్ జోన్ కు చేరుకుంది

- ప్లంజ్ పూల్ విస్తరణ పై పలు కమిటీలు పలుమార్లు విచారణ చేశారు.
- శ్రీశైలం డ్యాం అంచలంచెలుగా ప్రమాదపు అంచులకు చేరుకుంటుంది,
- ప్లంజ్ పూల్ వద్ద ఏర్పడిన గొయ్యి 150 అడుగుల మేర విస్తరించింది

మనగలం : శ్రీశైలం డ్యాం ఆనకట్ట పునాదులు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని నిపుణులు చెబుతున్నారు డ్యాం ముందు భాగంలో ఏర్పడిన పెద్ద గొయ్యి ఏటికేడు విస్తరిస్తోందని, ప్లంజ్ పూల్ విస్తరణ పై పలు కమిటీలు పలుమార్లు విచారణ చేశారు. చివరికి అందరు వాటర్ వీడియోగ్రఫీ కూడా చేశారు శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి శ్రీశైలం డ్యాం అంచలంచెలుగా ప్రమాదపు అంచులకు చేరుకుంటుంది ఆనకట్ట నిర్వహణ అలానా పాలన చూసే అధికారులు కరువయ్యారు డ్యాం ముందు భాగంలో ఏర్పడిన పెద్ద గొయ్యి డ్యాం సేఫ్టీ అథారిటీ కమిటీలను ఆందోళనకు గురిచేస్తుంది. రేడియల్ క్రస్ట్ గేట్ల ముందు ప్లంజ్ పూల్ వద్ద ఏర్పడిన గొయ్యి 150 అడుగుల మేర విస్తరించింది. అది మరింత పెరిగే ప్రమాదం ఉంది.







ఆనకట్ట పునాదులు బలంగా ఉండేందుకు 2014 లో నవయుగ కంపెనీ ద్వార 62 కాంక్రీట్ సిలిండర్లు అమర్చారు. అందులో కొన్ని పూర్తిగాను, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న సిలిండర్లను మరమ్మత్తులు చేస్తే తప్ప ప్లంజ్ పూల్ లో ఏర్పడిన గొయ్యి ని పూడ్చలేమని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.శ్రీశైలం డ్యాం భద్రతపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్లంజ్ పూల్ గొయ్యి ను పరిశీలించేందుకు నిపుణుల కమిటీలతో సర్వే చేయాలని అధికారులను ఆదేశించింది. జాతీయ అథారిటీ కమిటీ సభ్యులు కూడా ఆనకట్టను సందర్శించారు. విశాఖపట్టణం కు చెందిన అండర్ వాటర్ వీడియోగ్రఫీ చేసే నిపుణులతో ప్లంజ్ పూల్ వద్ద ఏర్పడ్డ గొయ్యి ను అంచనా వేయించింది. ఆ సర్వేలో పలు కీలకమైన విషయాలు బయటపడ్డాయి. ప్లంజ్ పూల్ వద్ద అమర్చిన స్టీల్ సిలిండర్లు పూర్తిగా దెబ్బతిన్న వీడియోలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో డ్యాం సేఫ్టీ పై పలు నిపుణుల కమిటీలు ఆందోళన వ్యక్తం చేశాయి.

## దివ్యాంగులకు ఇంటిస్థల పట్టాతో పాటు పక్కా ఇల్లు మంజూరుకు కృషి చేస్తా

మనగళం, నందికొట్కూరు :దివ్యాంగుల విన్నపం మేరకు మీకు ఇంటి స్థలంతో పాటు పక్కాగృహాలు మంజూరుకు కృషి చేస్తానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో అసెస్మెంట్ ఏ డి ఐ పి పథకం ద్వారా వికలాంగులు, వృద్ధులకు ఉచిత పరికరాలు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మనందరి టీడీపీ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ఏడాది పాలనలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు 90 శాతం నెరవేర్చారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తొలగించడం జరుగుతుందన్నారు.కొందరు దివ్యాంగులు ఇళ్ల పట్టాలు ఇప్పించి పక్కా గృహాలు మంజూరు చేయించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కోరడంతో అండగా ఉంటూ జిల్లా లోని అర్హులైన దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలంతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పల్లె రఘురామిరెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నందికొట్కూరు మండల స్థాయి అధికారులు పాల్గొని దివ్యాంగుల, వృద్ధుల ప్రత్యేక శిబిరంను విజయవంతం చేశారు,




- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

## నంద్యాల మీదుగా నాందేడ్ నుంచి తిరుపతికి వారాంతపు స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు

మనగళం, నంద్యాల :నంద్యాల మీదుగా నాందేడ్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నాందేడ్ కు వారాంతపు ఎక్స్ ప్రెస్ రైలు నడుపనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు నాందేడ్ బి తిరుపతిబినాందేడ్ స్పెషల్ ఎక్స్ప్రెస్ ను జూలై నెలలో రైలు నెంబర్ 07189 ప్రతి శుక్రవారం నాందేడ్ లో సాయంత్రం 4:30 గంటలకు బయలుదేరి నిజామాబాద్ మీదుగా చర్లపల్లి కి రాత్రి 9:30 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు శనివారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి వెళుతుందని, రైలు నెంబర్ 07190 తిరుపతిబి నాందేడ్ మళ్ళీ తిరుపతి లో ప్రతి శనివారం మధ్యాహ్నం 2:20 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 7:45 గంటలకు చేరుకొని చర్లపల్లి కి బయలదేరి ఆదివారం ఉదయం 1:40 గంటలకు చేరుతుందని, అదే రైలు నిజామాబాద్ మీదుగా నాందేడ్ కు ఉదయం 9:30 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. జూలై నెలలో మొత్తం 8 ట్రిప్పులు ఈ వారాంతపు ప్రత్యేక రైళ్లు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్ ప్రెస్ లు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రయాణికులు ఈ వారంతపు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.



నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి


## పాకిస్థాన్ తో యుద్ధంను 25నిముషాలలోపూర్తి చేసి పాకిస్తాన్ ను మోకాళ్ళ మీద కూర్చోబెట్టిన వ్యక్తి మోడీ





మనగళండోన్ భారత ప్రధాని గా గౌరవ నరేంద్ర మోడీ గారు సేవ, సుపరిపాలన 11సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలన కార్యక్రమలు రాష్ట్ర పార్టీ కీ జిల్లా పార్టీ కీ ఇచ్చింది, అందు లో భాగంగా డోన్ నియోజకవర్గం లోని కొత్తపల్లె, సీసం గుంతల, మల్యాల, %దీ%రామదుర్గం,యపదిన్నె, ఓబుళాపురం, రేకులకుంట,ఉంగరానిగుండ్ల మొత్తం 8 గ్రామాలలో పర్యటించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య, వారు పల్లెల్లో పర్యటన చేస్తూ నరేంద్ర మోడీ గారు కర పత్రాలు పంచుతూ దేశం కోసం నిరంతరం పాటుపడే పార్టీ బీజేపీ పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ ను గడగడ లాడించాడు అని కొందరు గ్రామాలలో రైతులు చెప్పడం చాలా సంతోషం అని వారు అన్నారు, మేము ఎప్పటికి మోడీ వెంట ఉంటాము అన్నారు, అలాగే యాపాదిన్నె గ్రామం లో రైతుల డ్రాగన్ ఫ్రూట్ పళ్ళ తోట యజమాని మాట్లాడుతు మాకు డ్రిప్ సౌకర్యం, సపసిడి మందులు, సపసిడి యంత్రపరికరాలు అందిస్తున్నాడు అని సంతోషం వ్యక్తం చేసారు, దేశం అభివృద్ధి కోసం పాటు పడే మహోన్నత వ్యక్తి మన ప్రధాని అని కొనియాడారు, రైతుల కు ఈ 11సంవత్సరాలనుండి అనేక పథకాలు ఎలా ఇచ్చారు అన్న విషయాలు వివరించిన బీజేపీ నాయకులు, ఈ పర్యటన లో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి గురించి వారి పాలన గురించి ప్రజల కు తెలియ జేయడం చాలా సంతోషం గా ఉంది అని బీజేపీ నాయకులు అన్నారు ,ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు %ఎఖ% హరి నాయుడు, ముదిరాజ్ లక్ష్మి నారాయణ, షేక్షా వలి, మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు


# నగరురు రాఘవేంద్ర ఇంటి వేడుకకు ప్రముఖులు హాజరు




మనగళం

కర్నూలు : బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరురు రాఘవేంద్ర కుమార్తె, కుమారుడి పంచ కట్టు, ఆఫ్ సారీ వేడుక కర్నూలు నగరం లోని పుష్ప రాజ్ ఫంక్షన్ హాల్ పెద్దపాడు రోడ్ నందు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుండి ప్రముఖులు బంధుమిత్రులు హాజరై నగరురు రాఘవేంద్ర సతీమణి బిందు కుమారుడు కుమార్తె లను ఆశీర్వదించారు...










# సంపాదకీయం

ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయలేదెందుకు?

దేశాభివృద్ధికి ఒక ముఖ్యమైన కొలమానం యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడం. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం. గత దశాబ్దకాలంగా అన్ని రంగాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ఎస్-ఎస్ఓ) గత నాలుగున్నర దశాబ్దాల్లో ఇంతటి భారీ స్థాయిలో నిరుద్యోగం ఎన్నడూ లేదని స్పష్టంగా తన నివేదికలో తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసి, ఇండియన్ రైల్వేస్ వంటి సంస్థల్లో లక్షలాది ఖాళీలు భర్తీ కాకుండా ఉండిపోయాయి. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు పది లక్షల ఖాళీలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పార్లమెంటుకు తెలిపింది. దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తూ, దేశం లోపల విపత్తులు సంభవించిన సమయాల్లో ఆదుకునే దేశ రక్షణ (ఆర్మీ) వ్యవస్థలో సైతం లక్షన్నరకు పైగా ఖాళీలు ఉన్నాయని మీడియాలో వార్తలు వచ్చాయి. అగ్నిపథ్ పథకం ఒక విఫల ప్రయోగం. హడావిడిగా దీన్ని ఏర్పాటు చేయడం, దీనిపై వస్తున్న విమర్శల్ని పట్టించుకోకపోవడం, కనీసం సమీక్ష కూడా చేయకపోవడం కేంద్ర ప్రభుత్వానికే చెల్లింది! అగ్నివీర్ల సర్వీస్‌ను కేవ లం నాలుగేండ్ల వ్యవధికి పరిమితం చేయడం సరైంది కాదు. అతి తక్కువ కాలం మాత్రమే సేవలం దించి ఆ తర్వాత వాళ్లు ఏ రకంగా స్థిరపడగలరు? దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్సి టీలు, కళాశాలలు, పాఠశాలలతో సహా మొత్తం విద్యారంగంలో అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులు లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి.

దేశంలోని అనేక రంగాల్లో లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారు. వీరిలో అనేక మందికి నియామక పత్రాలు కూడా లేవు. లక్షలాది మంది తాత్కాలిక ఉద్యోగులకు పెన్షన్, పి.ఫ్, ఆరోగ్య బీమా వంటి కనీస సౌకర్యాలు కొరవడి పలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక విద్యా సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతుల్లో ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పని చేస్తున్నారు. శాశ్వత ఉద్యోగాలు కాకుండా తుమ్మితే ఊడిపోయే విధంగా ఉద్యోగాలు ఉంటే ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల నుండి అంకిత భావం, చిత్తశుద్ధి ఎలా ఆశించగలం? యూపీఏ-1 ప్రభుత్వ హయాం నుండి అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశానికి ఎంతో మేలు చేసింది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమల్లో లోపాలు ఎదురైనప్పటికీ, దీన్ని మరింత పటిష్టం చేసి ఏడాదికి కనీసం రూ 2 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు చేయగలిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. దేశాభివృద్ధి ప్రక్రియలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కీలకం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ ప్రాధాన్యతను ఏ మాత్రం గుర్తించడం లేదు. అవసరమైన నిధులూ ఇవ్వడం లేదు. పైగా గ్రామీణ ఉపాధి హామీని అన్ని పట్టణాలకు విస్తరింప చేయాలని జాతీయ ఉద్యోగ, కార్మిక సంఘాలు ఎప్ప టినుంచో కోరుతున్నా, దానిపై నోరుమెదపడం లేదు.

కేంద్ర ప్రభుత్వ స్టాటిస్టిక్స్ మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే డేటా ప్రకారం మే, 2025లో 15-29 సంవత్సరాల వయస్సు ఉన్న గ్రామీణ యువతలో నిరుద్యోగం రేటు 13.7 శాతానికి, అదే అర్బన్ యువతలో 17.9 శాతానికి పెరిగింది. మహిళల్లో అయితే నిరుద్యోగం 5.8 శాతానికి పెరిగింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ఇచ్చిన నివేదిక గత దశాబ్ద కాలంలో మొత్తం దేశం యువతలో నిరుద్యోగ రేటు 22 శాతానికి చేరుకుందని పేర్కొంది. మరో పక్క సాఫ్ట్ వేర్ రంగంలోని పరిస్థితులు కూడా ఏమంత సజావుగా లేవు. ఉద్యోగాల భద్రత కొరవడింది. పలు ఐ.టి కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించేశాయి. సాంకేతిక పరిజ్ఞానం కేంద్రీకృతమవు తోంది. పలు కంపెనీల్లో వేతన స్తంభన నెలకొన్నది. దేశ సంపద పెరిగింది. కానీ అభివృద్ధి ఫలాలు దేశ ప్రజలందరికీ దక్కడం లేదు. ఇది మన వ్యవస్థ ప్రధాన వైఫల్యం. ప్రపంచంలో మన దేశ జీడీపీ ఏ స్థానానికి చేరుకున్నదనే దానికన్నా, ప్రజల ఆదాయాలు, పౌష్టికాహారం, విద్య,ఆరోగ్య సంరక్షణ, ఉపాధి కల్పన వంటి ముఖ్యమైన అంశాలను మాత్రమే దేశ ప్రగతి విషయంలో ప్రమాణికాలుగా తీసుకోవాలి.ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులకు దేశంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించాలి. ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఉపాధి కొరత సమస్యను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, విద్యార్థులు, మేధా వులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలి.

## దిగొస్తున్న బంగారం ధర..



మనగళం : గతకొద్ది రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమేణా దిగొస్తున్నాయి. దేశ, విదేశీ మార్కెట్లలో మదుపరులు ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితులు ఒక్కొక్కటిగా సర్దుకుంటుండటం.. ఈ విలువైన మెటల్స్ మార్కెట్లను తిరోగమనం దిశగా నడిపిస్తున్నది. ఈ క్రమంలోనే శుక్రవారం తులం పసిడి ధర మరో రూ.930 క్షీణించింది. దీంతో న్యూఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల విలువ రూ.97,670కి పరిమితమైంది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. వరుసగా గత 6 రోజుల్లో ధర రూ.3,040 కోల్పోవడం గమనార్హం. కాగా, ఇరాన్-ఇజ్రాయెల్ దాడులు, ప్రతిదాడులతో దద్దరిల్లిన మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఇప్పుడు కొంత ప్రశాంత వాతావరణం నెలకొనడం.. గోల్డ్, సిల్వర్ మార్కెట్ల పరుగులకు బ్రేక్ పడ్డట్టైందని మార్కెట్ వర్గాలు తాజా సరళిని విశ్లేషిస్తున్నాయి. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒప్పందం వార్తలూ మార్కెట్ సమీకరణాల్ని మార్చేశాయి. హైదరాబాద్‌లో.. :హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు పడిపోతున్నాయి. తులం 24 క్యారెట్ రేటు రూ.930 తగ్గి శుక్రవారం రూ.98,020గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాముల ధర రూ.850 పడిపోయి రూ.89,850 వద్ద స్థిరపడింది. గత 6 రోజుల్లో 24 క్యారెట్ ధర రూ.2,730, 22 క్యారెట్ రేటు రూ.2,500 తగ్గిందని మార్కెట్ లెక్కలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే భౌగోళిక, రాజకీయ అనిశ్చిత పరిస్థితుల నడుమ ఇన్నాళ్లూ మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత పెట్టుబడి సాధనాలైన గోల్డ్, సిల్వర్ వైపునకు తీసుకెళ్లారని.. కానీ ఇప్పుడు ఉద్రిక్తకర పరిస్థితులు చక్కబడుతుండటంతో తిరిగి ఇన్వెస్ట్‌మెంట్లను స్టాక్ మార్కెట్ల దిశగా పంపిస్తున్నారని ట్రేడ్ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అందువల్లే ధరల్లో ఈ మార్పు అని పేర్కొంటున్నారు. కొనుగోలుదారులు సైతం ధరలు ఇంకా పడిపోతాయేమోనని ఎదురుచూస్తున్నారని, దాంతో అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని జ్యుయెల్లర్స్ అంటున్నారు. ఇక ఆషాఢ మాసం సెంటిమెంట్ కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నట్టు పేర్కొంటున్నారు.

## పోస్టాఫీసుల్లో డిజిటల్ చెల్లింపులు





మనగళం : దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల్లోనూ డిజిటల్ చెల్లింపులు జరిపేందుకు వీలుపడనున్నది. ఆగస్టు నుంచి ఈ నూతన సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృతనిశ్చయంతో ఉన్న పోస్టాఫీస్.. ఇందుకోసం ప్రత్యేక ఐటీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. పోస్టాఫీసు ఖాతాలు యుపీఐ వ్యవస్థతో అనుసంధానం చేయకపోవడంతో అవి డిజిటల్ చెల్లింపులను అంగీకరించలేకపోతున్నాయి. నూతన అప్లికేషన్‌తో కొత్త ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తుండటం ఇక నుంచి క్యూఆర్ కోడ్‌తో చెల్లింపులు జరపడానికి వీలు పడనున్నదని పోస్టాఫీస్ వర్గాలు వెల్లడించాయి.

## సరికొత్త స్కార్పియో-ఎన్ ప్రారంభ ధర రూ.20.29 లక్షలు



మనగళం : దేశీయంగా ఎస్‌యూవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలోపెట్టుకొని మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్త మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్(ఏడీఏఎస్)తో తీర్చిదిద్దిన స్కార్పియో-ఎన్ మాడల్‌ను పరిచయం చేసింది. ప్రారంభ ధర రూ.20.29 లక్షలు.

## కెనరా బ్యాంక్ రూ.2,283.41 కోట్ల డివిడెండ్‌ను అందించింది



మనగళం : కెనరా బ్యాంక్.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర భుత్వానికి రూ.2,283.41 కోట్ల డివిడెండ్‌ను అందించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి రూ.2,283.41 కోట్ల డివిడెండ్‌ను అందించింది. శు క్రవారం నాడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఈ డివిడెండ్ చెక్‌ను కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ కే సత్యనారాయణ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు హర్‌దీప్ సింగ్ అహ్లువాలియా, భవేంద్ర కుమార్, ఎస్‌కే మజుందార్ పాల్గొన్నారు.

## ఉజ్బెకిస్థాన్ జార్మెడ్ విశ్వవిద్యాలయంతో అపోలో మెడ్‌స్కిల్స్ జట్టు

ZARMED UNIVERSITY 2022 Uzbekistan | Apollo MedSkills The Academic Partner

మనగళం : అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌నకు చెందిన అపోలో మెడ్‌స్కిల్స్ లిమిటెడ్.. ఉజ్బెకిస్థా న్‌కు చెందిన జార్మెడ్ విశ్వవిద్యాలయంతో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా భారతీయ విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి 'జాప్ ఎంబీబీఎస్ ప్రోగ్రామ్' ద్వారా వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అపోలో మెడ్‌స్కిల్స్ సీఈఓ శ్రీనివాస్ రావు పులిజాల తెలిపారు. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు భాషాపరంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వీరి కోసం ప్రత్యేకంగా ఆంగ్ల మాధ్యమంలో అనుభవజ్ఞులైన భారతీయ అధ్యాపక బృందంతో విద్యను బోధించనున్నట్లు ఆయన చెప్పారు. ఉజ్బెకిస్థాన్‌లో జార్మెడ్ విశ్వవిద్యాలయానికి చెందిన రెండు క్యాంప‌సలైన సమర్‌ఖండ్, బుఖారాల్లో ఎంబీబీఎస్ కోర్సు అందుబాటులో ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. అయితే జార్మెడ్ విశ్వవిద్యాలయంలో చేరాలనుకునే విద్యార్థులు నీట్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఎంబీబీఎస్ కోర్సును అపోలో మెడ్‌స్కిల్స్ డిజైన్ చేసిందని ఆయన వివరించారు. ఐదేళ్లు అకాడమిక్ కరిక్యులమ్‌తో పాటు ఒక సంవత్సరం హాస్పిటల్ అప్రెంటిషిపను అందించనున్నట్లు ఆయన చెప్పారు. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు భారత్‌లో ప్రాక్టీస్ చేసేందుకు ఎఫ్ఎంజీఈ/నెక్స్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తొలి ఏడాది నుంచే ఇందుకు సంబంధించి సమగ్ర శిక్షణను అందించనున్నట్లు ఆయన చెప్పారు. ఆరేళ్ల ఎంబీబీఎస్ కోర్సు ఫీజు మొత్తం రూ.32 లక్షల వరకు ఉండనుందని శ్రీనివాస్ తెలిపారు.

# టోల్ ఛార్జీలను తగ్గించుకోండిలా..!

మనగళం హైవే డ్రైవర్లకు కొనసాగుతున్న ఒత్తిడి తగ్గబోతోంది. భారత జాతీయ రహదారుల అథారిటీ తమ 'రాజ్‌మార్గ్‌యాత్ర' యాప్‌లో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫీచర్ రెండు గమ్యస్థానాల మధ్య అతి తక్కువ టోల్ ఛార్జీలతో కూడిన హైవే మార్గాన్ని గుర్తించడంలో ప్రయాణికులకు సహాయపడుతుంది. ఈ ఫీచర్ భారత జాతీయ రహదారుల అథారిటీను జులై 2025 నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని ఎన్‌హెచ్ఏఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. 2023లో ప్రారంభమైన రాజ్‌మార్గ్ యాత్ర యాప్, భారతీయ జాతీయ రహదారులపై లభ్యమయ్యే సౌకర్యాల గురించి వినియోగదారులకు సమాచారం అందిస్తుంది. ఇప్పుడు, ఈ యాప్ రెండు ప్రదేశాల మధ్య వివిధ మార్గాల్లో విధించే టోల్ ఛార్జీల వివరాలను కూడా ప్రియాణికులకు తెలియజేయనుంది. అంతేకాదు రెండు ప్రాంతాల మధ్య అత్యల్ప టోల్ ఛార్జీలు ఉన్న రహదారులను కూడా తెలియజేస్తుంది. ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ (ఐహెచ్ఎంసీఎల్) ఎఫిషియంట్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ అమృత్ సింగ్ మాట్లాడుతూ ఈ ఫీచర్‌ను ఎలా వినియోగించుకోవాలని వివరించారు. ఉదాహరణకు, ఢిల్లీ నుండి లక్నోకు ప్రయాణించడానికి మూడు వేర్వేరు మార్గాలు ఉంటే.. వాటిలో అతి తక్కువ టోల్ చార్జీలు కలిని మార్గాన్ని ఈ యాప్ ప్రయాణీకులకు చూయిస్తుందని ఆయన తెలిపారు. ప్రయాణీకులు యమునా ఎక్స్‌ప్రెస్‌వే, ఘజియాబాద్-అలీగఢ్-కాన్పూర్ మార్గం లేదా మొరాదాబాద్-బరేలీ-సీతాపూర్ మార్గం ద్వారా ప్రయాణించవచ్చని సింగ్ పేర్కొన్నారు. ఈ యాప్ రెండు నగరాల మధ్య అత్యల్ప టోల్ ఛార్జీలు ఉన్న మార్గాన్ని గుర్తిస్తుందని ఆయన తెలిపారు.

వార్షిక కోసం మీరు ఎలా దరఖాస్తు చేసుకోవచ్చు?..

భారత జాతీయ రహదారుల అథారిటీ ఇటీవల ఫాస్ట్ ట్యాగ్ వార్షిక పాస్‌ను విడుదల చేసింది. దీని ధర రూ. 3,000, ఈ పాస్ ఏ హైవేలోనైనా 200 టోల్-ఫ్రీ ట్రిప్పులను అనుమతిస్తుంది. దీని వ్యాలిడిటీ వన్ ఇయర్ వరకు ఉంటుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ ఆగస్టు 15, 2025 నుండి అమలులోకి రానున్నాయి. అయితే పాస్ గడువు ముగిసేలోపు మీరు 200 టోల్-ఫ్రీ ట్రిప్పులను పూర్తి చేస్తే, మీరు మీళ్లీ ఫాస్ట్ ట్యాగ్‌ను రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. వార్షిక పాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి, వినియోగదారులు భారత జాతీయ రహదారుల అథారిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా హైవే యాత్ర యాప్‌లో కూడా దరఖాస్తు చేసుకొవచ్చు. మీ వాహనం యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేసి యాక్టివ్ ఫాస్ట్ ట్యాగ్ వివరాలను వారు ధృవీకరించాలి. ఆ తర్వాత, రూ. 3,000 ఒకేసారి చెల్లింపు చేయాలి.



# దీన్ని తొక్కే కదాని పడేస్తే అద్భుత లాభాలని కోల్పోతారు?



మనగళం వెల్లుల్లి తొక్క ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది. మనకు పాదాల వాపు సమస్య ఉంటుంది. ఈ సమస్యని ఈజీగా తగ్గించడానికి మార్కెట్లో చాలా రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొంచెం నీళ్లు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టి ఆ తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. ఇంకా వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టి ఆ తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు.

# ఖాళీ కడుపుతో కొత్తిమీర నీళ్లు తాగితే..?

మనగళం కొత్తిమీర నీరు ఎసిడిటీ, పిత్తాను తగ్గించడంలో చాలా మేలు చేస్తుంది. కొత్తిమీరలోని గుణాలు పొట్టకు మేలు చేస్తాయి. కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపులో యాసిడ్ స్థాయి తగ్గుతుంది. ఎసిడిటీ వల్ల వచ్చే మంట, నొప్పి తగ్గుతుంది. కొత్తిమీరలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది అసిడిటీ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర నీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కొత్తిమీరలో అధిక పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొత్తిమీర గింజలలో ఉండే థైమోల్ అనే పదార్థం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే జీర్ణ రసాల స్రావాన్ని పెంచుతుంది. అలాగే, కొత్తిమీర నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. బరువు నియంత్రణ, బరువు తగ్గడంలో కొత్తిమీర నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొత్తిమీరలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది. ఆకలి దప్పులను తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. కొత్తిమీరలో ఉన్న పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. థైరాయిడ్ సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది. కొత్తిమీర ఆకులు, కాండం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి.



ఇవి సరైన థైరాయిడ్ పనితీరుకు సహాయపడతాయి.

# నెల రోజులపాటు అన్నం తినకపోతే..?

మనగళం బరువు తగ్గడానికి ప్రజలు చాలా కష్టపడతారు. ఆహార నియంత్రణ కూడా చాలా ముఖ్యం. బరువు తగ్గాలనుకునే వారు నెల రోజులు అన్నాన్ని వదిలేస్తే.. మరికొద్ది రోజుల్లో తేడా మీకే తెలుస్తుంది. బియ్యం వేగంగా కేలరీలను పెంచుతుంది.. జీవక్రియను నెమ్మదిస్తుంది. ఇది పొట్ట కొవ్వు, ఊబకాయాన్ని పెంచుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే ఒక నెలపాటు అన్నం మానేయండి. మనం ఎక్కువ కార్బోహైడ్రేట్లను తీసుకున్నప్పుడు వాటిని జీర్ణం చేయడానికి మనకు ఎక్కువ చక్కెర అవసరం. అప్పుడు మన శరీరంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. శరీరంలో షుగర్ లెవెల్ పెరిగితే మధుమేహం సమస్య తీవ్రమవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు సమస్య పెరుగుతుంది. అలాగే థైరాయిడ్, పీసీఓడీ బాధితులకు కూడా ఇది మంచిది కాదు. ఏదైనా వ్యాధితో బాధపడేవారు శరీరంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి అన్నం తక్కువగా తినాలి. షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. అన్నం తినడం వల్ల బద్ధకం పెరుగుతుంది. తరచుగా నిద్ర వస్తుంది. దీనివల్ల పనిపై ఆసక్తి ఉండదు. కానీ, అన్నం తినడం మానేస్తే శరీరం మునుపటి కంటే చురుగ్గా మారుతుంది. సోమరితనం తగ్గుతుంది. కూర్చున్న, నిలబడినా నిద్ర మత్తు ఉండదు. మీరు ఇంతకు ముందెన్నడూ అనుభవించని అనేక మార్పులను మీరు గమనిస్తారు. శరీరం బరువు తగ్గినట్లు అనిపిస్తుంది. దీంతో మీ మెదడు మరింత చురుకుగా ఉండటం వల్ల మీరు వేగంగా పని చేస్తారు. బియ్యంలో లభించే కార్బోహైడ్రేట్లు మన శరీరానికి శక్తినివ్వడానికి అవసరం. దాన్ని పక్కన పెడితే మనల్ని బలహీనపరుస్తుంది. దీనివల్ల కండరాలు బలహీనపడతాయి. శరీరంలో పోషకాలు, ఖనిజాల లోపం సంభవించవచ్చు. శరీరంలోని కొవ్వును తగ్గించడమే లక్ష్యం కావాలి. కండరాలను బలహీనపరచవద్దు.



# రాత్రి మిగిలిన చపాతీ పడేస్తున్నారా..?



ముందు రోజు రాత్రి భోజనంలో మిగిలిపోయిన రోటీని మర్నాడు తింటే ఏమవుతుంది..? ఇలా మిగిలిపోయిన రోటీ, చపాతీలను ఆ మార్నడు తింటే ఏమవుతుందో తెలుసా..? అయితే, చాలా మంది ఇలా మిగిలిపోయిన చపాతీలు తినేందుకు భయపడుతుంటారు. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తే ప్రమాదం ఉంటుందని ఆందోళన చెందుతుంటారు. కానీ, దీన్ని తినడం వల్ల మధుమేహం, బరువు పెరగడం వంటి అనేక సమస్యలు నయం అవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. మిగిలి పోయిన చాపాతీలు ఆ మర్నాడు తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. ప్రతి ఒక్కరూ అప్పుడే పాన్ మీద నుంచి తీసిన వేడి వేడి రోటీని తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రి మిగిలిపోయిన పాత రోటీ విషయానికి వస్తే, చాలా మంది ఆకలిని చంపేసుకుంటుంటారు. కానీ, రాత్రి మిగిలిన చపాతీ మన రోగనిరోధక శక్తిని పెంచుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అందుకని రాత్రి మిగిలిపోయిన రోటీని మళ్లీ నూనె పోసి వేడిచేయటం కాకుండా అలాగే తినాలని చెబుతున్నారు. మిగిలిపోయిన రోటీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. మీకు మలబద్ధకం సమస్య ఉంటే, ఇలా రాత్రి మిగిలిపోయిన చపాతీ తింటే మంచిది. ఉదయాన్నే దీన్ని తినడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు. బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. బరువును నియంత్రించడంలో ఇలా సద్ది రొట్టె తినడం ప్రయోజనకరంగా ఉంటుంది . తాజా రొట్టెతో పోలిస్తే సద్ది రొట్టెలో తక్కువ కేలరీలు ఉన్నాయి. త్వరగా బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి సహాయపడుతుంది. అంతేకాదు.. రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. మధుమేహ రోగులకు ఉదయం పాలతో మంచి అల్పాహారంగా పనిచేస్తుంది.

# పిత్తాశయంలో రాళ్లు ఎందుకు ఏర్పడతాయో



మనగళం ఆరోగ్యమే మహాభాగ్యం.. అందుకే ఆరోగ్యంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ప్రస్తుత కాలంలో ఎన్నో వ్యాధులు వెంటాడుతున్నాయి. కావున.. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.. మన శరీరంలో కొన్ని ప్రత్యేక అవయవాలు ఉన్నాయి.. వాటి పనితీరు ఏ మాత్రం మందగించినా లేదా వాటికి ఆటంకం ఏర్పడినా వ్యక్తి తట్టుకోవడం కష్టం.. అటువంటి అవయవాల్లో పిత్తాశయం ఒకటి.. జీర్ణవ్యవస్థలో పిత్తాశయం ఒక ముఖ్యమైన భాగం. ఇది పిత్త వాహిక ద్వారా కాలేయం.. చిన్న ప్రేగులకు అనుసంధానించబడి ఉంటుంది. కొవ్వును జీర్ణం చేసే ఒక ప్రత్యేక రకం ఎంజైమ్ కాలేయంలో ఉత్పత్తి అవుతుంది. దీనినే పిత్తం అంటారు. కాలేయం నుంచి ఇది పిత్త వాహిక ద్వారా గాల్ బ్లాడర్‌లో జమ అవుతుంది. ప్రస్తుతకాలంలో పిత్తాశయంలో రాళ్లు చాలా సాధారణ వ్యాధిగా మారాయి. చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా ఇది జరుగుతుంది. సాదారణంగా స్టోన్ గురించి వినగానే ప్రజలు చాలా తరచుగా భయాందోళనలకు గురవుతారు. రాళ్లకు సకాలంలో చికిత్స చేస్తే, మీరు ఈ వ్యాధిని వదిలించుకోవచ్చు. కానీ పదే పదే నిర్లక్ష్యం చేస్తే అది తీవ్రమైన వ్యాధిగా రూపం దాల్చుతుంది. ఆహారంలో ఉన్న కొవ్వును జీర్ణం చేయడానికి, పిత్త వాహిక పిత్తాశయం ద్వారా చిన్న ప్రేగులోకి వెళుతుంది. కొన్నిసార్లు ఈ పిత్తాశయం (గాల్ బ్లాడర్) లో రాళ్లు క్రమంగా ఏర్పడటం ప్రారంభిస్తాయి. ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పిత్తాశయంలో కాల్షియం, మినరల్స్ చేరడం వల్ల రాళ్లు ఏర్పడటం ప్రారంభమవుతుందని చాలా మందికి అపోహ ఉంది. కానీ చాలా పరిశోధనలు దీనిని పూర్తిగా కొట్టిపారేస్తున్నాయి. పరిశోధనల ప్రకారం.. గాల్ బ్లాడర్‌లో కొలెస్ట్రాల్ అధికంగా చేరడం వల్ల రాళ్ల సమస్య ఏర్పడుతుంది. 40 ఏళ్లు పైబడిన మహిళలు, ముఖ్యంగా అధిక బరువు ఉన్న వారిలో పిత్తాశయంలో రాళ్ల సమస్య ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక అనారోగ్యం తర్వాత రాళ్ల సమస్య తరచుగా సంభవిస్తుంది. పిత్తాశయం నుంచి రాళ్ళు పిత్త వాహికలోకి ప్రవేశిస్తే.. అది కామెర్లు.. ప్యాంక్రియాస్‌లో వాపు వంటి తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. ఈ వ్యాధికి ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చు.

# బెండకాయ తింటే జరిగేది ఇదే..

మనగళం బెండకాయ.. చాలా మంది ఇష్టపడే కూరగాయాల్లో ఇది కూడా ఒకటి. దీని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. దాదాపు ప్రతి ఇంటిలో వారంలో ఒక్కసారైనా బెండకాయలను వండుతుంటారు. తినడానికి రుచికరంగా ఉండే బెండకాయ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలిగిస్తుందన్న సంగతి మీకు తెలుసా.. ఆ నిజాలు తెలిస్తే ఇకపై బెండకాయే మీ ఫేవరేట్ వెజిటేబుల్ కావడం ఖాయం. మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు బెండకాయలో ఉన్నాయి. విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ కె1 తో పాటు ఫైబర్, పొటాషియం, అయోడిన్ మరియు మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. వాటితో పాటు ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు ఉన్నాయి. అంతేకాదు బెండకాయలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. రక్తం గడ్డ కట్టడాన్ని బెండకాయలు నివారిస్తాయి. వీటిని తినడం వలన శరీరంలో ఉన్న చెడు బ్యాక్టీరియా తగ్గి.. మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. అదేవిధంగా కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా కంట్రోల్ అవుతాయి. దీని వలన గుండె సంబంధిత సమస్యలకు దూరంగా ఉండొచ్చు. బెండకాయలను తింటే బాడీలో షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. ఇందులో ఉండే యాంటీ డయాబెటిక్ లక్షణాలు కార్బోహైడ్రేట్ లను జీవక్రియ ఎంజైమ్ ల పరిమాణాన్ని తగ్గించి.. ఇన్సూలిన్ ఉత్పత్తిని పెంచడానికి దోహదపడుతుందని తెలుస్తోంది. అంతేకాకుండా బెండకాయలను తినడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వలన వ్యాధి కారక క్రిములు, ఇన్ ఫెక్షన్లతో పోరాడే శక్తి లభిస్తుంది. చర్మ సమస్యలు నివారణ కావడంతో పాటు కంటి చూపు మెరుగుపడుతుంది.



ఆదివారం 29 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక





# ఆలయానికి ఏనుగును గిఫ్ట్‌గా ఇచ్చిన నటి త్రిష


మనగళం తమిళ నటి త్రిష కృష్ణన్ తమిళనాడులోని అరప్పుకోట్టైలో ఉన్న శ్రీ అష్టలింగ ఆదిశేష సెల్వ వినయగర్ మరియు శ్రీ అష్టభుజ ఆదిశేష వరాహి అమ్మన్ ఆలయాలకు 'గజ' అనే పేరు గల యాంత్రిక ఏనుగును (మెకానికల్ ఎలిఫెంట్) బహూకరించారు. పీపుల్ ఫర్ క్యాటిల్ ఇన్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి ఆమె ఈ విరాళం అందించారు. ఆలయ సంప్రదాయాలను గౌరవిస్తూనే, నిజమైన ఏనుగులకు ఎలాంటి హాని కలగకుండా చూడాలనే ఉద్దేశ్యంతో ఈ యాంత్రిక ఏనుగును బహూకరించింది త్రిష. ఈ యాంత్రిక ఏనుగు సుమారు 3 మీటర్ల పొడవు, 800 కిలోల బరువుతో నిజమైన ఏనుగులాగే ఉంటుంది. ఇది చక్రాలపై నడుస్తుంది, భక్తులపై నీరు చల్లుతుంది, తల, చెవులు కదపగలదు. రూ. 6 లక్షలతో తయారైన ఈ ఏనుగును ఆలయ వేడుకల సమయంలో ఉపయోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




# సీ అడ్వెంచర్ మూవీ.. 'కార్తి 29'లో నాని!

మనగళం తమిళ కథానాయకుడు కార్తి తన 29వ చిత్రం కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సర్దార్ 2 సినిమాను కంప్లీట్ చేసిన కార్తి మరోవైపు వా వాతియర్ సినిమాకు కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. అయితే ఇవే కాకుండా ఇప్పుడు మరో ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టాడు. తన కెరీర్‌లో 29వ సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు తమిళ్ దర్శకత్వం వహిస్తుండగా.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. సముద్ర నేపథ్యంగా సాగే పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రంలో కార్తి మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఈ చిత్రంలో తెలుగు నటుడు నాని అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల నాని నటించిన హిట్ 3 సినిమాలో కార్తి అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే. హిట్ 4లో కార్తినే కథానాయకుడిగా నటించబోతున్నాడు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరి మధ్య ఉన్న స్నేహబంధాన్ని దృష్టిలో పెట్టుకొని కార్తి 29లో నానిని భాగం చేయాలని చిత్రబృందం భావిస్తుందని సమాచారం.

# సమంతకు షాకిచ్చిన బాలీవుడ్..



మనగళం అసలే చేతిలో సినిమాల్లేవు.. ఆశలన్నీ ఆ ఒక్క వెబ్ సిరీస్‌పైనే ఉన్నాయి.. ఇప్పుడా సిరీస్ కూడా ఆగిపోయిందనే ప్రచారం జరుగుతుంది.. ఇలాంటి సమయంలో సమంత ఏం చేయబోతున్నారు..? బాలీవుడ్‌లో ఈమె ఫ్యూచర్ ఎలాంటి మలుపులు తిరగబోతుంది..? నిజంగానే ఈమె నటిస్తున్న రక్త్ బ్రహ్మాండ్ సిరీస్ ఆగిపోయిందా..? ఆగితే దానికి కారణమేంటి..? రెండేళ్ళ కింద విజయ్ దేవరకొండతో ఖుషీ సినిమాలో నటించాక.. టాలీవుడ్ వైపు చూడట్లేదు సమంత. పూర్తిగా ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టారు.. పైగా సినిమాల కంటే ఎక్కువగా వెబ్ సిరీస్‌లు మాత్రమే చేస్తున్నారు. రెండేళ్ళ కింద విజయ్ దేవరకొండతో ఖుషీ సినిమాలో నటించాక.. టాలీవుడ్ వైపు చూడట్లేదు సమంత. పూర్తిగా ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టారు.. పైగా సినిమాల కంటే ఎక్కువగా వెబ్ సిరీస్‌లు మాత్రమే చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ లాంటి సిరీస్‌లతో ముంబైకి మకాం మార్చేసారు స్యామ్. తాజాగా రక్త్ బ్రహ్మాండ్ అనే సిరీస్ చేస్తున్నారు.సిటాడెల్ సెట్స్‌పై ఉన్నపుడే.. రక్త్ బ్రహ్మాండ్ సిరీస్ అనౌన్స్ చేసారు మేకర్స్. ఈ సిరీస్ కూడా రాజ్ డికేనే క్రియేట్ చేస్తున్నారు. ఏడాది కిందే మొదలుపెట్టిన ఈ సిరీస్ షూటింగ్ ఇప్పటికే చాలా వరకు పూర్తైంది. ఇన్‌డోర్ టాకీ అంతా పూర్తైందని.. ఔట్ డోర్ యాక్షన్ సీక్వెన్సుల కోసం రెడీ అవుతున్నట్లు తెలిపారు మేకర్స్. ఈ సిరీస్ కూడా రాజ్ డికేనే క్రియేట్ చేస్తున్నారు. కానీ అంతలోనే ఈ సిరీస్ ఆగిపోయిందనే ప్రచారం మొదలైంది. ఎగ్జిగ్యూటివ్ ప్రొడ్యూసర్ కారణంగా కోట్ల రూపాయల స్కామ్ జరగడంతో రక్త్ బ్రహ్మాండ్‌ను ఆపేయాలని నెట్ ఫ్లిక్స్ నిర్ణయించుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ అది నిజం కాదని.. నెక్ట్స్ షెడ్యూల్‌లో సమంతతో పాటు ఆదిత్య రాయ్ కపూర్ జాయిన్ అవుతారని చెప్పారు రాజ్ డీకే. మరోవైపు శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత.. మా ఇంటి బంగారంతో త్వరలోనే ప్రేక్షకులను పలకరించబోతున్నారు. కానీ అది నిజం కాదని.. నెక్ట్స్ షెడ్యూల్‌లో సమంతతో పాటు ఆదిత్య రాయ్ కపూర్ జాయిన్ అవుతారని చెప్పారు రాజ్ డీకే. మరోవైపు శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత.. మా ఇంటి బంగారంతో త్వరలోనే ప్రేక్షకులను పలకరించబోతున్నారు.

# కన్నప్ప ఫస్ట్ డే కలెక్షన్ ఎంతంటే..



మనగళం ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా దూసుకుపోతున్న సినిమా కన్నప్ప. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా వచ్చిన ఈ సినిమాను మోహన్ బాబు నిర్మించారు. డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలై సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్న సినిమా కన్నప్ప. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో మోహన్ బాబు నిర్మించారు. రామాయణ్, మహాభారత వంటి సీరియల్స్ రూపొందించిన డైరెక్టర్ ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇందులో తమిళ్ బ్యూటీ ప్రీతి ముకుందన్ కథానాయికగా నటించారు. అలాగే ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. జూన్ 27న విడుదలైన ఈ సినిమాకు మొదటి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రతి ఒక్కరి యాక్టింగ్ అదిరిపోయిందని.. అలాగే బీజీఎమ్, సాంగ్స్ సినిమాలకు మరో హైలెట్ అయ్యాయి. ఇక క్లైమాక్స్ లో విష్ణు నటవిశ్వరూపం చూపించారంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ట్రేడ్ నివేదికల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా మొదటి రోజు రూ. 20 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు సమాచారం.కేవలం మన దేశంలోనే మొత్తం రూ. 10 కోట్లకు పైగా వసూళ్లు వచ్చినట్లు సమాచారం. మంచు విష్ణు కెరీర్ లోనే అత్యధిక ఓపెనింగ్స్ రాబట్టిన సినిమా ఇదే అంటున్నారు. ఇక శనివారం, ఆదివారం ఈ రెండు రోజులు ఈ సినిమా వసూళ్లు మరింత పెరిగే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ డే కలెక్షన్స్ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ప్యాక్టరీ బ్యానర్స్ పై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఈ సినిమాను తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీ, ఇంగ్లీష్ భాషలలో రిలీజ్ చేశారు. ఇక ఈ సినిమాకు ప్రభాస్, మోహన్ లాల్ ఇద్దరు ఎలాంటి పారితోషికం తీసుకోలేదు. ఈ చిత్రాన్ని న్యూజిలాండ్ లో దాదాపు ఎనిమిది నెలలు చిత్రీకరించారు. మొత్తం 800 మంది సిబ్బంది ఈ చిత్రానికి వర్క్ చేసినట్లు సమాచారం.




# జూనియర్.. నో ఫియర్
# హీరోగా గాలి జనార్ధన రెడ్డి కుమారుడు

మనగళం ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'జూనియర్'. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని రాధాకృష్ణ దర్శకత్వంలో రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఇందులో 'జూనియర్.. నో ఫియర్' అనిపించే హుషారైన కాలేజీ కుర్రాడిగా కిరీటి కనిపించారు. తన చుట్టూ ఉన్న వారిని ఆకర్షించే వ్యక్తిత్వం ఉన్న ఈ యువకుడు శ్రీలీలను ఇష్టపడతాడు. గొడవతో మొదలైన వారి జర్నీ క్రమంగా ఎట్రాక్టివ్ కెమిస్ట్రీగా మారుతుంది. ఈ టీజర్‌లో కిరీటి అదరగొట్టాడనే చెప్పాలి. తన డ్యాన్స్, స్టంట్స్, స్పాట్ ఆన్ కామిక్ టైమింగ్ అద్భుతంగా ఉన్నాయి. అలాగే కిరీటి చెప్పిన డైలాగులు ఆకట్టుకున్నాయి. ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. టీజర్ చివరిలో బాస్ పాత్రలో జెనీలియా డిసౌజా కనిపించడం ఆసక్తికరం. అలాగే హాస్య పాత్రలో వైవా హర్ష కనిపించారు. కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ గ్రాండ్ విజువల్స్‌తో అద్భుతంగా ఉంది. అలాగే దేవిశ్రీప్రసాద్ సంగీతం కూడా అలరించింది. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీలో భాషల్లో జులై 18న గ్రాండ్‌గా 'జూనియర్' విడుదల కానుంది.



# టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్ 2025.. అస్సలు వద్దంటున్న క్రికెట్ ఫ్యాన్స్!



మనగళం : 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుండగా.. కోహ్లీ, రోహిత్ టీ20కు రిటైర్ అవ్వడంతో, అభిమానులు వన్డే ఫార్మాట్ కోసం డిమాండ్ చేస్తున్నారు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్‌కు ప్రిపరేషన్‌గా టీ20 ఫార్మాట్‌ను ఎంచుకున్నారు. కానీ కొంతమంది అభిమానులు ఆసియా కప్ వన్డేలో జరగాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆసియా కప్ 2025 ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఇండియాలో జరగనుంది. దీనికి సంబంధించి ఇటీవలె సోని స్పోర్ట్స్ ఒక పోస్టర్‌ను కూడా రిలీజ్ చేసింది. సాధారణంగా ఆసియా కప్‌ను వన్డే ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. గతంలో ఒకసారి టీ20 ఫార్మాట్‌లోనూ నిర్వహించారు. అయితే.. ఈ సారి కూడా ఆసియా కప్‌ను టీ20 ఫార్మాట్‌లోనే నిర్వహించనున్నారు. అందుకు కారణం ఏంటంటే.. వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్ 2026 జరగనుంది. ఈ మెగా టోర్నీకి కూడా భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే.. ఈ సారి కూడా ఆసియా కప్‌ను టీ20 ఫార్మాట్‌లోనే నిర్వహించనున్నారు. అందుకు కారణం ఏంటంటే.. వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్ 2026 జరగనుంది. ఈ మెగా టోర్నీకి కూడా భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇలా టీ20 వరల్డ్ కప్ కంటే ముందు జరిగే ఆసియా కప్‌ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహిస్తుంటారు. ఎందుకంటే.. టీ20 ఫార్మాట్‌కు ఆటగాళ్లు అలవాటు పడతారని, టీ20 వరల్డ్ కప్‌కు ఈ ఆసియా కప్ ఒక ప్రీ టోర్నీలా పనికొస్తుందని అలా నిర్వహిస్తారు. ఈ సారి కూడా అలానే చేయనున్నారు. ఇలా టీ20 వరల్డ్ కప్ కంటే ముందు జరిగే ఆసియా కప్‌ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహిస్తుంటారు. ఎందుకంటే.. టీ20 ఫార్మాట్‌కు ఆటగాళ్లు అలవాటు పడతారని, టీ20 వరల్డ్ కప్‌కు ఈ ఆసియా కప్ ఒక ప్రీ టోర్నీలా పనికొస్తుందని అలా నిర్వహిస్తారు. ఈ సారి కూడా అలానే చేయనున్నారు. కానీ, టీమిండియా క్రికెట్ అభిమానులు మాత్రం ఈ సారి టీ20 ఫార్మాట్‌లో వద్దని వన్డే ఫార్మాట్‌లోనే ఆసియా కప్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. వారి డిమాండ్ వెనుక ఒక కారణం ఉంది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మను మిస్ అవుతున్నాం.. వారి ఆట చూడాలంటే.. ఆసియా కప్ 2025 వన్డే ఫార్మాట్‌లోనే నిర్వహించాలని కోరుతున్నారు. కానీ, టీమిండియా క్రికెట్ అభిమానులు మాత్రం ఈ సారి టీ20 ఫార్మాట్‌లో వద్దని వన్డే ఫార్మాట్‌లోనే ఆసియా కప్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. వారి డిమాండ్ వెనుక ఒక కారణం ఉంది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మను మిస్ అవుతున్నాం.. వారి ఆట చూడాలంటే.. ఆసియా కప్ 2025 వన్డే ఫార్మాట్‌లోనే నిర్వహించాలని కోరుతున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 వరల్డ్ కప్ 2024 ఫైనల్ విజయం తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. కొన్ని వారాల క్రితం టెస్టు ఫార్మాట్‌కు కూడా ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. ఇక వీరిద్దరూ టీమిండియా తరపున కేవలం వన్డేల్లోనే కనిపిస్తారు. అందుకే వీరిద్దరి కోసం ఆసియా కప్‌ను టీ20 ఫార్మాట్‌లో కాకుండా వన్డే ఫార్మాట్‌లో నిర్వహించాలని కోరుతున్నారు. అలా అయితే రోహిత్, కోహ్లీ ఆటను ఇంకాస్త ఎక్కువ చూడొచ్చని వారి ఆశ. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 వరల్డ్ కప్ 2024 ఫైనల్ విజయం తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. కొన్ని వారాల క్రితం టెస్టు ఫార్మాట్‌కు కూడా ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. ఇక వీరిద్దరూ టీమిండియా తరపున కేవలం వన్డేల్లోనే కనిపిస్తారు. అందుకే వీరిద్దరి కోసం ఆసియా కప్‌ను టీ20 ఫార్మాట్‌లో కాకుండా వన్డే ఫార్మాట్‌లో నిర్వహించాలని కోరుతున్నారు. అలా అయితే రోహిత్, కోహ్లీ ఆటను ఇంకాస్త ఎక్కువ చూడొచ్చని వారి ఆశ.

# ప్రాక్టీస్.. ప్రాక్టీస్.. నెట్స్‌లో చెమటోడ్చిన టీమ్ ఇండియా

మనగళం : ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్ కోసం టీమ్‌ఇండియా జోరుగా ప్రాక్టీస్ చేస్తున్నది. వచ్చే నెల 2 నుంచి మొదలయ్యే రెండో టెస్టులో ఎలాగైనా ఇంగ్లండ్‌కు దీటైన పోటీనివ్వాలన్న పట్టుదలతో భారత్ అందుకు తగ్గట్లు సిద్ధమవుతున్నది. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్ కోసం టీమ్‌ఇండియా జోరుగా ప్రాక్టీస్ చేస్తున్నది. వచ్చే నెల 2 నుంచి మొదలయ్యే రెండో టెస్టులో ఎలాగైనా ఇంగ్లండ్‌కు దీటైన పోటీనివ్వాలన్న పట్టుదలతో భారత్ అందుకు తగ్గట్లు సిద్ధమవుతున్నది. తొలి టెస్టును చేజేతులా వదిలిపెట్టుకుని సిరీస్‌లో 0–1తో వెనుకంజలో ఉన్న టీమ్‌ఇండియా సిరీస్‌లో ముందంజ వేయాలని చూస్తున్నది. రెండో టెస్టుకు వేదికైన బర్మింగ్‌హామ్‌లో శుక్రవారం క్రికెటర్లు నెట్ ప్రాక్టీస్‌లో బిజీగా గడిపారు. తొలి మ్యాచ్ ఓడిపోయిన ప్రభావం ఏమాత్రం కనిపించకుండా ఒకరికొకరు మద్దతు తెలుపుకుంటూ లోపాలపై దృష్టి సారించారు. నాయక ద్వయం శుభ్‌మన్‌గిల్, రిషబ్ పంత్‌కు త్రోడౌన్ స్పెషలిస్టులు బంతులు విసిరారు. తొలి టెస్టులో రెండు సెంచరీలతో మంచి ఫామ్‌మీదున్న పంత్ అదే జోరు కొనసాగించాలని చూస్తున్నాడు. వైవిధ్యమైన షాట్లతో ప్రత్యర్థి బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారిన పంత్ తనదైన రోజున ఎంతటి బౌలర్‌నైనా తుత్తునియలు చేయడంలో ముందుంటాడు...

# రోహిత్ ,కోహ్లీ వచ్చేస్తున్నారు.. ఆస్ట్రేలియాతో టీ20,



మనగళం : టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గతేడాది టీ20లకు గుడ్ బై చెప్పేశారు. ఆశ్చర్యకరంగా కొన్ని రోజుల క్రితమే టెస్ట్ ఫార్మాట్ కు కూడా వీడ్కోలు పలికారు. ఇప్పుడు ఈ దిగ్గజాలను కేవలం వన్డేల్లో మాత్రమే చూడగలం. ఈ క్రమంలో త్వరలోనే టీమిండియా ఆసీస్ పర్యటనకు వెళ్లనుంది. ప్రతిష్ఠాత్మక టీ 20 ప్రపంచకప్ కు ముందు భారత జట్టు ఎక్కువగా టీ20లు, వన్డేలు ఆడడంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే టీమిండియా ఆస్ట్రేలియాలోనూ పర్యటించనుంది. అక్కడ ఆతిథ్య జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. వన్డే సిరీస్ అక్టోబర్ 19, 2025న పెర్త్ నుండి ప్రారంభమై అక్టోబర్ 25న సిడ్నీలో ముగుస్తుంది. ఆశ్చర్యకరంగా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌ల అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు అమ్ముడయ్యాయని వార్తలు వస్తున్నాయి. బహుశా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డే సిరీస్‌లో ఆడనుండడం దీనికి కారణం కావొచ్చు.

ఆస్ట్రేలియా– భారత్ మ్యాచ్‌ల షెడ్యూల్..

తొలి వన్డే: అక్టోబర్ 19 – పెర్త్ స్టేడియం
రెండో వన్డే: అక్టోబర్ 23 – అడిలైడ్ ఓవల్
మూడో వన్డే: అక్టోబర్ 25 – సిడ్నీ క్రికెట్ స్టేడియం

వన్డే సిరీస్ తర్వాత, రెండు జట్లు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడతాయి, ఇది అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో ప్రారంభమై నవంబర్ 8న బ్రిస్బేన్‌లో ముగుస్తుంది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ సిరీస్, రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు సన్నద్ధమయ్యేందుకు మంచి అవకాశం.

టీ20 సిరీస్.

తొలి టీ20: అక్టోబర్ 29 – కాన్‌బెర్రా
రెండో టీ20: అక్టోబర్ 31 – మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్
మూడో టీ20: నవంబర్ 2 – హెూబార్ట్
నాలుగో టీ20: నవంబర్ 6 – గోల్డ్ కోస్ స్టేడియం
ఐదో టీ20: నవంబర్ 8 – గబ్బా క్రికెట్ స్టేడియం

కోహ్లీ–రోహిత్ ల కోసం.. : అక్టోబర్–నవంబర్ నెలల్లో జరగనున్న ఇండియా–ఆస్ట్రేలియా వన్డే సిరీస్ కోసం క్రికెట్ అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. "సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే వన్డే, కాన్‌బెర్రాలోని టీ20ఐ టిక్కెట్లు నాలుగు నెలల ముందుగానే అమ్ముడయ్యాయి. ఇది ఈ మ్యాచ్‌లకు అధిక డిమాండ్‌ను సూచిస్తోంది. ఈ మ్యాచ్‌లు మాత్రమే కాకుండా, ఎంసిజిలో జరిగే టీ20 , గబ్బాలో జరిగే టీ20ఐలకు కూడా అధిక డిమాండ్ ఉంది" అని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది.

# ఇంగ్లాండ్‌లో వైభవ్ మరణశాసనం.. కేవలం 19 బంతుల్లోనే.!




మనగళం : 14 ఏళ్ల చిచ్చరపిడుగు.. మరోమారు ఇంగ్లాండ్‌లో రచ్చ లేపాడు.. ఆ ప్లేయర్ మరెవరో కాదు.. వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్ అండర్–19తో జరుగుతోన్న యూత్ వన్డే సిరీస్‌లో బౌండరీల వర్షం కురిపించాడు వైభవ్.. మరి ఆ ఇన్నింగ్స్ ఏంటో.? ఇప్పుడు చూసేద్దాం మరి. వైభవ్ సూర్యవంశీ తుఫాను ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ జట్టును బెంబేలెత్తించింది. %ఖూా% 2025లో అంతర్జాతీయ స్థాయి బౌలర్లను ఓ ఆట ఆడుకున్న వైభవ్.. ఇప్పుడు ఇంగ్లాండ్ అండర్–19 జట్టుతో జరుగుతోన్న యూత్ %ాణ×% సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాడు. సిక్సర్లు, ఫోర్లతో రచ్చచేశాడు. వైభవ్ 19 బంతుల్లో తన తుఫాను ఇన్నింగ్స్‌లో 48 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే లాంటి విధ్వంసకర బ్యాట్స్‌మెన్లు గత కొన్ని నెలలుగా దేశీయ క్రికెట్ నుంచి అండర్–19 క్రికెట్ వరకు, ఆపై ఐపీఎల్ 2025లో తమ బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించారు. ముఖ్యంగా ఐపీఎల్ చరిత్రలో అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా సెంచరీ చేసి వైభవ్ రికార్డుల్లోకి ఎక్కాడు. జూన్ 27వ తేదీ శుక్రవారం ఇంగ్లాండ్ హెూవ్‌లోని సస్సెక్స్ కౌంటీ గ్రౌండ్‌లో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో.. ఇంగ్లాండ్ అండర్–19 జట్టు కేవలం 174 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత వైభవ్ టీమ్ ఇండియాకు తుఫాను ఆరంభం ఇచ్చాడు. ఈ యువ బ్యాట్స్‌మెన్ తన మొదటి సిక్స్‌గా బాదాడు. దీని తర్వాత వైభవ్ సిక్సర్లు, ఫోర్లలో మాత్రమే పరుగులు సాధించడం విశేషం. ముఖ్యంగా ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో వైభవ్ 3 సిక్సర్లు బాదాడు. ఆ ఓవర్ చివరి రెండు బంతుల్లో వరుసగా 2 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ తన అర్ధసెంచరీ వైపు సాగుతుండగా.. ఎనిమిదో ఓవర్‌లో స్పిన్నర్ వేసిన బంతిని భారీ షాట్ ఆడబోయి.. పెవిలియన్ చేరాడు వైభవ్. మొత్తం మీద వైభవ్ ఇన్నింగ్స్‌లో కేవలం 19 బంతుల్లో 5 సిక్సర్లు, 3 ఫోర్లు కొట్టి 48 పరుగులు చేశాడు. అంటే అతడు బౌండరీల రూపంలో ఏకంగా 42 పరుగులు చేశాడు. కాగా, ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ విరాట్ జెర్సీ నెంబర్ 18 ధరించిన విషయం తెలిసిందే.

# టీ20ల్లో ఇక బ్యాటర్ల దుమ్ములేపుడే.




మనగళం : జూలై 2 నుంచి అమలు చేయనున్న 8 ప్రధాన క్రికెట్ నియమాలలో ఐసీసీ మార్పులు చేసింది. కానీ ఇప్పుడు ఐసీసీ టి20 ఇంటర్నేషనల్‌లో పవర్‌ప్లే ఓవర్లకు సంబంధించి కూడా ఒక ముఖ్యమైన మార్పు అమలులోకి రానుంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. %ు%20 క్రికెట్‌ను మరింత రసవత్తరంగా మార్చేందుకు, %×జజ% ఓ పెద్ద నిర్ణయం తీసుకుంది. పురుషుల క్రికెట్ %ు%20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో పవర్‌ప్లే నియమాలలో కీలక మార్పులు తీసుకొచ్చింది. %ు%20 క్రికెట్‌ను మరింత రసవత్తరంగా మార్చేందుకు, %×జజ% ఓ పెద్ద నిర్ణయం తీసుకుంది. పురుషుల క్రికెట్ %ు%20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో పవర్‌ప్లే నియమాలలో కీలక మార్పులు తీసుకొచ్చింది. కొత్త రూల్ ప్రకారం, %ు%20 అంతర్జాతీయ మ్యాచ్‌లో వర్షం లేదా మరేదైనా కారణం వల్ల ఇన్నింగ్స్ ఓవర్లు కుదిస్తే, పవర్‌ప్లే ఓవర్లు.. ఓవర్లకు బదులుగా బంతుల ఆధారంగా నిర్ణయించబడతాయి. కొత్త రూల్ ప్రకారం, %ు%20 అంతర్జాతీయ మ్యాచ్‌లో వర్షం లేదా మరేదైనా కారణం వల్ల ఇన్నింగ్స్ ఓవర్లు కుదిస్తే, పవర్‌ప్లే ఓవర్లు.. ఓవర్లకు బదులుగా బంతుల ఆధారంగా నిర్ణయించబడతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, 20 ఓవర్ల ఇన్నింగ్స్‌లో మొదటి 6 ఓవర్లు పవర్‌ప్లే.. కానీ కొత్త నిబంధనల ప్రకారం.. ఇన్నింగ్స్ 5 ఓవర్లు అయితే పవర్‌ప్లే 1.3 ఓవర్లు. 6 ఓవర్ల ఇన్నింగ్స్‌లో.. పవర్‌ప్లే 1.5 ఓవర్లు ఉంటుంది. 10 ఓవర్ల ఇన్నింగ్స్‌లో పవర్‌ప్లే 3 ఓవర్లు ఉంటుంది. ఏదైనా కారణం చేత మ్యాచ్ 19 ఓవర్లు అయితే, పవర్‌ప్లే 5.4 ఓవర్లు ఉంటుంది. %ు%20 క్రికెట్‌లో పవర్‌ప్లే నియమాలు జూలై 2 నుంచి అమలులో రానున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, 20 ఓవర్ల ఇన్నింగ్స్‌లో మొదటి 6 ఓవర్లు పవర్‌ప్లే.. కానీ కొత్త నిబంధనల ప్రకారం.. ఇన్నింగ్స్ 5 ఓవర్లు అయితే పవర్‌ప్లే 1.3 ఓవర్లు. 6 ఓవర్ల ఇన్నింగ్స్‌లో.. పవర్‌ప్లే 1.5 ఓవర్లు ఉంటుంది. 10 ఓవర్ల ఇన్నింగ్స్‌లో పవర్‌ప్లే 3 ఓవర్లు ఉంటుంది. ఏదైనా కారణం చేత మ్యాచ్ 19 ఓవర్లు అయితే, పవర్‌ప్లే 5.4 ఓవర్లు ఉంటుంది. %ు%20 క్రికెట్‌లో పవర్‌ప్లే నియమాలు జూలై 2 నుంచి అమలులో రానున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో కూడా ఐసీసీ పెద్ద మార్పు చేసింది. ఇప్పుడు ఓవర్ రేట్‌ను సరిచేయడానికి టీ20 క్రికెట్‌లో స్టాప్ క్లాక్ నియమాన్ని అమలు చేయనున్నారు. ఓవర్ ముగిసిన తర్వాత.. కొత్త ఓవర్ ప్రారంభించడానికి ఒక నిమిషం సమయం ఇవ్వబడుతుంది. జట్టు రెండుసార్లు విఫలమైతే.. వారికి రెండు హెచ్చరికలు అందుతాయి. అలా జరగకపోతే.. సదరు జట్టుకు ఐదు పరుగులు జరిమానా విధిస్తారు. టెస్ట్ క్రికెట్‌లో కూడా ఐసీసీ పెద్ద మార్పు చేసింది. ఇప్పుడు ఓవర్ రేట్‌ను సరిచేయడానికి టీ20 క్రికెట్‌లో స్టాప్ క్లాక్ నియమాన్ని అమలు చేయనున్నారు. ఓవర్ ముగిసిన తర్వాత.. కొత్త ఓవర్ ప్రారంభించడానికి ఒక నిమిషం సమయం ఇవ్వబడుతుంది. జట్టు రెండుసార్లు విఫలమైతే.. వారికి రెండు హెచ్చరికలు అందుతాయి. అలా జరగకపోతే.. సదరు జట్టుకు ఐదు పరుగులు జరిమానా విధిస్తారు. వన్డే క్రికెట్‌లో కూడా ఒక పెద్ద మార్పు జరిగింది. ఇప్పుడు ప్రతి ఇన్నింగ్స్‌లో మొదటి 35 ఓవర్లకు రెండు కొత్త బంతులతో మ్యాచ్ ఆడతారు. తదుపరి 15 ఓవర్లలో ఫీల్డ్ సైడ్ ఆ రెండు బంతుల్లో ఒకదానికి మాత్రమే ఎంచుకుంటుంది. వన్డే క్రికెట్‌లో కూడా ఒక పెద్ద మార్పు జరిగింది. ఇప్పుడు ప్రతి ఇన్నింగ్స్‌లో మొదటి 35 ఓవర్లకు రెండు కొత్త బంతులతో మ్యాచ్ ఆడతారు. తదుపరి 15 ఓవర్లలో ఫీల్డ్ సైడ్ ఆ రెండు బంతుల్లో ఒకదానికి మాత్రమే ఎంచుకుంటుంది.

# కోహ్లీ ఒక్క పోస్ట్‌కు 12 కోట్లు.. ఇన్‌స్టాగ్రామ్‌లో స్టార్ క్రికెటర్ హవా




మనగళం : టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్‌కోహ్లీకి ఉన్న క్రేజ్ మామూలు కాదు. ఇప్పటికే టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినా కోహ్లీని ఆరాధించే అభిమానులకు కొదువలేదు. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కల నెరవేరడంలో కీలకమైన కోహ్లీకి సోషల్‌మీడియాలో కనకవర్షం కురుస్తున్నది. ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీ ఒక పోస్ట్‌కు ఎవరూ ఊహించిన విధంగా ఏకంగా రూ.12కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాడు. ఈ విషయాన్ని ఇన్‌ఫ్లూయెన్సర్ మార్కెటింగ్ హబ్ తమ తాజా నివేదికలో పేర్కొంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 274మిలియన్ల ఫాలోవర్లను కల్గి ఉన్న కోహ్లీ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఆర్జిస్తున్న ప్లేయర్లలో గ్లోబల్ స్టార్స్ లెబ్రాన్ జేమ్స్, నెయ్‌మర్‌తో కలిసి 14వ స్థానంలో కొనసాగుతున్నాడు. పోర్చుగల్ సాకర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ఒక పోస్ట్‌కు రికార్డు స్థాయిలో 27 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందుతున్నాడు. ఇదిలా ఉంటే పూమాతో ఎనిమిదేండ్ల ఒప్పందం ముగియడంతో కోహ్లీ తాజాగా అజిలిటాస్‌తో భాగస్వామ్యం ఏర్పరుచుకున్నాడు. ఈ కంపెనీలో కోహ్లీ 40 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు మనీకంట్రోల్ పేర్కొంది.

# గెలుపు బాటలో లంక!.. బంగ్లా రెండో ఇన్నింగ్స్ 115/6



మనగళం : బంగ్లాదేశ్‌తో రెండో టెస్టులో శ్రీలంక భారీ విజయాన్ని చేరువలో ఉంది. 211 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌కు దిగిన బంగ్లా మూడో రోజు ఆట ముగిసేసరికి 6 వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేసింది. కెప్టెన్ ధనంజయ డిసిల్వా(2/13), ప్రభాత్ జయసూర్య(2/47) ధాటికి బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. షాద్మాన్ ఇస్లాం(12), అనాముల్‌హక్(19), మోమినుల్ హక్(15), కెప్టెన్ నజ్ముల్(19) స్వల్ప స్కోర్లకే పరిమితమయ్యారు. లిటన్‌దాస్(13) క్రీజులో ఉన్నాడు. చేతిలో 4 వికెట్లు ఉన్న బంగ్లా 96 పరుగుల వెనుకంజలో ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 290/2 తొలి ఇన్నింగ్స్‌కు దిగిన లంక 458 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ పతుమ్ నిస్సనక(158) సెంచరీతో కదంతొక్కగా, చండిమల్(93), కుశాల్ మెండిస్(84) అర్ధసెంచరీలతో రాణించారు. తైజుల్ ఇస్లాం(5/131) ఐదు వికెట్లతో రాణించాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310